రైతు సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం...

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...

మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వనతడుపుల పుష్పలత నర్సయ్య

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి) రైతుల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు మల్లాపూర్ మండలం లోని గొర్రెపల్లి వెంకట్రావు పేట వేంపల్లి వాల్గొండ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వన తడుపుల పుష్పలత నర్సయ్య లతో కలిసి ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వరివేస్తే ఉరి అని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులను అనేక ఇబ్బందుల పాలు చేశారని కట్టింగుల పేరుతో రైతులను నిలువు దోపిడీ చేశారన్నారు నేడు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతిగా రైతుల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందని రైతులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా కొనుగోలు సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు తూకం విషయంలో రైతులకు ఎలాంటి అన్యాయం జరిగినా ఊరుకోబోమన్నారు కావున రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకొని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దన్నారు.

ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వన తడుపుల పుష్పలత నర్సయ్య కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి పలువురు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

అగ్ని ప్రమాదంలో ఆటో స్టోర్ దగ్ధం...

ప్రమాద స్థలాన్ని సందర్శించిన జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి మే 02 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ మార్కెట్ యార్డ్ సమీపంలో గల ఆటో స్టోర్ లో శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది ఎట్టి ప్రమాదం స్థానికంగా తీవ్ర ఆందోళనకు గురిచేసింది శ్రీనాథ్ ఆటో స్టోర్ లోని ఆయిల్ టైర్లు ప్లాస్టిక్ వస్తువులు అగ్ని ప్రమాదంలో పూర్తిగా ఖాళీ బూడిదయ్యాయి విషయం తెలిసిన వెంటనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు హుటాహుటిన ప్రమాద స్థలానికి వెళ్లి ప్రమాదం సంభవించడానికి గల కారణాలను మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు పద్మాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి బాధిత వ్యాపారిని పరామర్శిస్తూ ప్రమాదానికి గల అడిగి తెలుసుకొని ప్రభుత్వం తరఫున అన్ని రకాల సహాయాన్ని అందించాలని సూచించారు ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా వ్యాపార సంస్థల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు నేటి ప్రమాదంలో సుమారు 40 లక్షల వరకు నష్టం సంభవించినట్లు ఆటో స్టోర్ యజమాని తెలియజేసినట్లు దువ్వాడ కృష్ణారావు తెలిపారు ఈ ఘటనతో స్థానిక వ్యాపార వర్గాల్లో ఆందోళన నిలవనగా జువ్వాడి కృష్ణారావు తక్షణ స్పందించినందుకు ప్రజలు అభినందనలు తెలిపారు బాధితులకు త్వరితగతిన సహాయం అందించాలని నష్టపరిహారం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పోలీస్ అధికారులు అగ్నిమాపక సిబ్బంది స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

మహమ్మద్ అజీమ్ జన్మదిన సందర్భంగా అన్నదానం...

సేవతో మానవత్వాన్ని చాటిన అజీమ్ జన్మదిన వేడుకలు...
పేదలు నిరాశ్రయులకు ఆహారం పంపిణీ...
“సేవే పరమో ధర్మం” సందేశంతో కార్యక్రమం..

మెట్ పల్లి మే 02 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మహమ్మద్ అజీమ్ టియూడబ్ల్యూజె ఐజేయు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ పుట్టినరోజు సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పేదలు నిరాశ్రయులు భక్తులకు ఆహారం పంపిణీ చేస్తూ మహమ్మద్ అజీమ్ మానవత్వాన్ని చాటుకున్నారు .

సేవే పరమో ధర్మం అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ సమాజంలోని అవసరమైన వారికి సహాయం చేయడం.

ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు తన పట్ల ఉన్న అభిమానంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్పల్లి అధ్యక్షులు.

డాక్టర్ బూరం సంజీవ్ మాజీ అధ్యక్షులు ఆగ సురేశ్ ఏశమేని గణేశ్ ముత్యాల రమేష్ సాజిద్ అబూజర్ పుల్ల శ్రీనివాస్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

అగ్ని ప్రమాదానికి గురైన ఆటో స్టోర్ ను సందర్శించిన ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి) మెట్ పల్లి పట్టణ మార్కెట్ యార్డును ఆనుకుని ఉన్న శ్రీనాథ్ ఆటో స్పేర్ షాప్ శనివారం ప్రమాదవశాత్తూ అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమవగా సంఘటన స్థలాన్ని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల కల్వకుంట్ల సంజయ్ పరిశీలించారు ఎమ్మెల్యే సంజయ్ దుకాణ యజమానిని పరామర్శించి జరిగిన నష్టంపై విచారం వ్యక్తం చేశారు అగ్ని ప్రమాదానికి గల కారణాలను అధికారులు వెంటనే తెలుసుకుని నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు బాధితుడికి ప్రభుత్వ పరంగా అందే సహాయాన్ని త్వరిత గతిన అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఫైర్ సేఫ్టీ చర్యలు తప్పనిసరిగా పాటించాలని వ్యాపారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు స్థానిక ప్రజలు వ్యాపారులు అప్రమత్తంగా ఉండి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు వివిధ హోదాల నాయకులు వ్యాపారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

ధ్యాగ వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ధ్యాగ వెంకన్న ఇటీవల మృతి చెందగా శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు గ్రామంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోయినపెల్లి సత్యనారాయణ రావు స్థానిక సర్పంచ్ ధ్యాగ గంగాధర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బరకం చిట్టిబాబు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం మాజీ ఎంపిటిసి బరకం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి...

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

పంట కొనుగోలు పై అకాల వర్షాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష...

జగిత్యాల మే 04 (వుదయం ప్రతినిధి) రబీ 2025 2026 పంట సీజన్ సంబంధించి పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం రబీ 2025 2026 పంట కొనుగోలు పై రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర బిసి సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర పశు సంవర్ధక క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వయో వృద్ధులు వికలాంగులు ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామ కృష్ణ రావు పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున సోమవారం జిల్లా కలెక్టర్లతో ఎమర్జెన్సీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగిందన్నారు రబి సీజన్ కు సంబంధించి మే నెల కీలకం అయినందున తగిన ఏర్పాట్లు చేసి కొనుగోలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు ఇందుకు జిల్లా కలెక్టర్లు సన్నద్ధంగా ఉండాలని సూచించారు ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షాలు జిల్లా కలెక్టర్లు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు ధాన్యం కొనుగోలు సంబంధించి పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని తెలిపారు అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు గన్ని బ్యాగులు ప్యాడి క్లీనసమయం అని అందుకు అన్ని విధాలా సిద్ధంగా ఉండాలన్నారు రాష్ట్రాలు అకాల వర్షాలు ఉన్నందున టార్పలిన్ లు ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు వచ్చే రెండు నుండి మూడు వారాలు చాలా జాగ్రత్తగా ఉంటూ ధాన్యం కొనుగోళ్లను విజయవంతం చేయాలని సూచించారు అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామ కృష్ణా రావు మాట్లాడుతూ మే నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని దీనికి అనుగుణంగా జిల్లా కలెక్టర్ లు సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేయాలని రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున రైతులకు అవసరమైన సలహాలు సూచనలు సకాలంలో అందించాలని తెలిపారు ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ ను పెంచాలన్నారు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలన్నారు అదే విధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని పాడీని ప్రొటెక్ట్ చేయాలన్నారు రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున ఉరుములు మెరుపులతో కూడుకున్న వర్షాలు కురిస్తే రైతులు చెట్ల కింద కరెంటు పోల్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలన్నారు వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ మే నెల మొత్తం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల మీదనే దృష్టిసారించాలన్నారు కొనుగోలు చేసిన ధాన్యం నిల్వ ఉంచే గోడౌన్లు సరిపడా ఉండే విధంగా చూడాలని లేకుంటే ముందస్తు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా సమస్యలు ఉంటే ప్రత్యక్షంగా సందర్శిస్తానని అన్నారు కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలించే క్రమంలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే దృష్టి తీసుకురావాలన్నారు జిల్లాలో లారీల కొరత హమాలీల కొరత గన్నీల కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఒక కొనుగోలు కేంద్రం నుండి ఒక లారీ ఖచ్చితంగా మిల్లులకు వెళ్లాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కొనుగోలు కేంద్రాల్లో అవసరం మేరకు టార్ఫ లిన్ లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బిఎస్ లత జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మేనేజర్ జితేంద్ర ప్రసాద్ జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి రఘువరన్ డిసిఓ మనోజ్ కుమార్ జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం..

కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని ప్రతి ఒక్కరూ సొంత ఇంటి నిర్మాణం చేపట్టుకోవాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరిగిందని ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రం ద్వారా దాసరి శాంతా రాజం దంపతులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టుకొని సోమవారం ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ వేడుకలు చేపట్టారు ఇట్టి వేడుకలకు కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు విచ్చేసి తో కలిసి నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొని యజమానులకు నూతన వస్త్రాలను అందజేశారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగా ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరిగిందని ప్రొసిడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ప్రొసీడింగ్ పత్రం తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం త్వరగా చేపట్టుకోవాలని సూచించారు .

అలాగే ఇంకా ఎవరైనా ఇల్లు రానివారు అర్హులు ఉంటే త్వరలోనే వారందరికీ కూడా అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం నాయకులు చేపూరి కృష్ణారెడ్డి అశోక్ దారిశెట్టి గణేష్ పడాల లచ్చన్న మామిడి మహేష్ ఇందిరమ్మ ఇంటికి గృహ ప్రవేశం యజమానులు తదితరులు పాల్గొన్నారు

ప్రభాకర్ రావు అంతిమయాత్రలో జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలోని విశ్రాంత మండల అభివృద్ధి అధికారి ప్రభాకర్ రావు శనివారం మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు అదేవిధంగా సారంగాపూర్ మండలం నగునూరు గ్రామానికి చెందిన దామోదర్ రావు శ్రీనివాస్ రావుల మాతృమూర్తి ఇటీవల మృతిచెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం ధర్మపురి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు బెత్తపు లక్ష్మణ్ మాజీ జెడ్పిటిసి సభ్యులు సౌళ్ళ భీమయ్య మాజీ సర్పంచ్ బల్మూరి నారాయణరావు మాజీ ఫాక్స్ చైర్మన్ బల్మూరి సత్యంరావు తదితరులు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు హర్షనీయం...

ఈ నెల 5న చేపట్టబోయే నిరాహార దీక్ష రద్దు...

హరి అశోక్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్



జగిత్యాల మే 04 (వుదయం ప్రతినిధి) ఈనెల 2న జరిగిన టీజీఈజేఏసి రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలు ఉద్యోగ పెన్షనర్ల కు ఊరటనిచ్చాయని అందుకే ఈ నెల 5న టీజీఈజేఏసీ తలపెట్టిన నిరాహార దీక్ష రద్దు చేసుకున్నట్లు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశంలో ఈ నెల 5న టీజీఈజేఏసి తలపెట్టిన నిరాహార దీక్షతో పాటు అన్ని నిరసన కార్యక్రమాలు సీఎం హామీ మేరకు రద్దు చేసుకున్న సందర్భంగా సీఎం కీలక నిర్ణయాలు హామీలను హరి అశోక్ కుమార్ వివరించారు పీఆర్సీ పై వెంటనే నివేదిక సమర్పించాలని శివ శంకర్ కమిటీని ముఖ్యమంత్రి ఆదేశించారని ఈ నివేదిక ఆధారంగా జేఏసీ నేతలతో చర్చించి కొత్త వేతన సవరణ ఫిట్మెంట్ ప్రకటిస్తామని పెండింగ్ లో ఉన్న 5 డిఏ బకాయిలను కలుపుతామన్నారు జూన్ 1వ తేది లోగా రాష్ట్రంలోని ఉద్యోగులకు పెన్షనర్లకు కొత్త ఆరోగ్య కార్డులు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు పెన్షనర్లకు ఇవ్వాల్సిన బకాయిల కోసం 6000 కోట్ల రూపాయలు చెల్లిస్తామని గడువు ప్రకటించారు అధనంగా 1000కోట్ల రూపాయలు పెండింగ్ బకాయిల కోసం కేటాయిస్తామన్నారు ఓపిఎస్ డిమాండ్ల లో ఇప్పటికీ 26 డిమాండ్స్ నెరవేర్చడం మిగతా డిమాండ్స్ కు హామీ ఇవ్వడం తో నిరాహార దీక్ష విరమణ నిర్ణయం టీజీఈజేఏసీ తీసుకున్నట్లు హరి అశోక్ కుమార్ వివరించారు ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిసీ హన్మంత్ రెడ్డి కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్ ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు ఎండి యాకుబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు సత్యనారాయణ సయ్యద్ యూసుఫ్ ఎండి ఇక్బాల్ మహిళా కార్యదర్శి బొబ్బటి కరుణ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి రాజేశ్వర్ మెట్ పల్లి అధ్యక్షులు కుందేళ్ల మురళి మల్యాల అధ్యక్షులు రెవిన్యూ యాకుబ్ ధర్మపురి అధ్యక్షులు కే గంగాధర్ రాయికల్ అధ్యక్షులు రాములు తదితరులు పాల్గొన్నారు

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూర్ రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ మండలానికి చెందిన 85 లక్షల 9 వేల 860 రూపాయలు విలువ గల 85 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

అంబరాన్నంటిన బిజెపి సంబరాలు...

మూడు రాష్ట్రాల్లో విజయ డంకా మోగించిన బిజెపి...

స్వీట్లు పంపిణీ చేసుకుని టపాసులు పేల్చిన బిజెపి నేతలు...

కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో 3రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ విజయడంక మోగించిన సందర్భంగా కథలాపూర్ మండల కేంద్రంలో స్వీట్లు పంపిణి చేసి టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్న భారతీయ జనతా పార్టీ నేతలు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణతో పాటు దేశం మొత్తం కాషాయమయం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు బీజేపీ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించిన ఓటర్లకు వారు పాదాభివందనాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతీ భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి కథలాపూర్ మహేష్ కాసోజీ ప్రతాప్ గాంధారి శ్రీనివాస్ పిడుగు ప్రతాప్ రెడ్డి ఆరే శివ రాజాం ప్రసాద్ భూమయ్య కిషోర్ రాము నాయక్ రాజేందర్ సత్యం గంగారెడ్డి జలందర్ భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత

* మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్.

కరీంనగర్ మే 4 (వుదయం ప్రతినిధి)

ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతగా పరిష్కరిస్తున్నామని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు.

కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణ లోగల కళాభారతి లో సోమవారం రోజు ప్రజావాణికి కార్యక్రమం జరిగింది. కమీషనర్ ప్రఫుల్ దేశాయ్,

డిప్యూటీ కమీషనర్ ఖాదర్ మొహియుద్దీన్ పలు విభాల అధికారులు ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ప్రజా వాణీ మొత్తం 20 దరఖాస్తులు రాగా ఇందులో ఇంజినీరింగ్ 9, టౌన్ ప్లానింగ్ 6, రెవెన్యూ 2, సానిటేషన్ 1, ఇందిరమ్మ 2 చొప్పున దరఖాస్తులు రావడం జరిగింది. దరఖాస్తుల పరిష్కారం సంబంధించి

సెక్షన్ల వారిగా దరఖాస్తులను

పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు.

పేదల సొంతింటి కల సాకారం..

ధర్మపురిలో ఘనంగా గృహప్రవేశం
కోసునూరుపల్లిలో ఇందిరమ్మ ఇంటి వేడుక

జిల్లా గ్రంధాలను చైర్మన్ సంగనబట్ల. దినేష్ సంతోషి

ధర్మపురి,మే 4(వుదయం ప్రతినిధి): పేదల సొంతింటి కలను నెరవే ర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ధర్మపురి మండలం కోసునూరుపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వం మంజూ రు చేసిన ఇందిరమ్మ ఇంటి వేడుక సందడిగా సాగింది. గ్రామానికి చెందిన చదువు శేఖర్ రెడ్డి లాస్య దంపతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మంజూరైన గృహ నిర్మాణ పనులు పూర్తి కావడం తో,సోమవారం వారు తమ నూతన గృహంలో అడుగుపెట్టా రు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ సంస్థ ప్రతినిధులు సంగన బట్ల దినేష్ సంతోషి, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల.నాగలక్ష్మి రాజేష్, ధర్మపురి వ్యవసా య మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య లక్ష్మణ్ ప్రత్యేపేదవాడికి గూడు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయ మని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక కుటుంబాల్లో వెలుగులు నిండు తున్నాయని కొనియాడారు.ఈ వేడు కలో నాయ కులు

మధుకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, కోరుట్ల శ్రీను, గడ్డి రాజన్న, తిరుపతి ,ఇతర కుటుంబ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ధర్మపురిలో ఉత్సాహంగా రైతువారం

ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన

మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి

ధర్మపురి,మే 04(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ధర్మపురిలో రైతు వారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు వేదిక స్థాయి సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి ముఖ్య అతిథిగా హాజర య్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రభుత్వం చేపట్టిన రైతు వారం కార్యక్రమం అన్నదాతల అభివృద్ధికి దిక్సూచిలా మారుతుందన్నారు.రైతు సంక్షేమ పథ కాలపై ప్రతి రైతుకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ము ఖ్య ఉద్దేశమని తెలిపారు. భూసా ర పరీక్షల ప్రాధాన్యతను వివరి స్తూ పొలాల్లో మట్టి సేకరణ పద్ధతులు, అధిక దిగుబడుల కోసం చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపుని చ్చారు.ఈ కార్యక్ర మంలో జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్, ధర్మ పురి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చిలుముల లావణ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంగ.నర్సింహులు,మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, హెచ్ఈఓ వంశీ,వ్యవసాయ శాఖ సిబ్బంది,నియోజకవర్గ పరిధిలోని రైతులు ఈ సమావేశానికి హాజరయ్యారు.అధికారుల సూచనలతో రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి:: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

★ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, మే 04 (వుదయం ప్రతినిధి) అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి మండలం బండారిగుంట గ్రామానికి చెందిన సుధాకర్ రవీందర్, శోభన్ తమకు గ్రామ శివారు సర్వేనెంబర్ 556లోని ఎకరం 22 గుంటల భూమి ఉందని దీనిని కొందరు అక్రమంగా దొంగ పట్టా చేయించుకున్నారని దీనిని పరిశీలించి ఆ పట్టా రద్దు చేసి మా పేరును విరాసిత్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డీ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన ఎం రాఘవరెడ్డి తనకు అన్నం పెట్టకుండా పోషణకు వేధిస్తున్న ఇద్దరు కుమారులు కోడలిపై చర్య తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారిగా రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు పెద్దపల్లి పట్టణానికి చెందిన జి సుమలత తనకు జీవనోపాధి కింద ఏదైనా ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖని జనరల్ ఆసుపత్రి సేవలు మెరుగుపరచాలి....జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

శ్రీహర్షపిల్లల విభాగంలో ఓపీ, ఐపీ సేవలు బలోపేతం చేయాలి
ఈఎన్టీ వైద్యుడిని కాంట్రాక్ట్‌పై నియమించి శస్త్రచికిత్సలు ప్రారంభించాలి
అవసరమైతే అదనపు వైద్యులను నియమించాలి – అభివృద్ధి పనులు గడువుల్లో పూర్తి చేయాలిఐడిఓసి కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, మే04 (వుదయం ప్రతినిధి) (రామగుండం) గోదావరిఖని జనరల్ ఆసుపత్రి సేవలను మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.
సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో పిల్లల విభాగానికి సంబంధించిన ఓపీ, ఐపీ సేవలను బలోపేతం చేయాలని ఆదేశించారు.అవసరమైతే అదనంగా పీడియాట్రిక్ వైద్యులను నియమించుకోవాలని సూచించారు. ఈఎన్టీ వైద్యుడిని కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమించి ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు త్వరితగతిన ప్రారంభించాల్సిందిగా పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి పనులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డాక్టర్.కృపాబాయి, డాక్టర్. శిరిష, డాక్టర్.రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

★ కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ మే4(వుదయం ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీ క రిం చా రు . మొత్తం 99 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజన్లో పరిధిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది.కరీంనగర్ రెవెన్యూ డివిజన్ కు 75 దరఖాస్తులు, హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ కు 14 దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్, రెవిన్యూ డివిజన్లలో వచ్చిన మొత్తం దరఖాస్తులు 188. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్, జెడ్పి సీఈవో శ్రీనివాస్, ఏవో సుధాకర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఏఐ, రోబోటిక్ లెర్నింగ్ ప్రోగ్రాం భేష్..!

- ఇలాంటి సమ్మర్ కోచింగ్ విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తాయి

- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ

పెద్దపల్లి మే 04 (వుదయం ప్రతినిధి) వేసవి సెలవులను సృజనాత్మకంగా వినియోగించుకునేందుకుతెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్, టీ ఫైబర్, సూపర్ టీచర్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సూపర్ సమ్మర్ కంప్యూటర్, ఏఐ & రోబోటిక్స్ లెర్నింగ్ ప్రోగ్రాం'ను సోమవారం ప్రారంభమైంది. గాంధీ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలోని గాంధీ పార్క్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఈ సమ్మర్ క్యాంప్‌ను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడి లెర్నింగ్ ప్రోగ్రాం తీరుపై అడిగి తెలుసుకున్నారు. ప్రోగ్రామ్ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు ఈ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకుని కంప్యూటర్, ఏఐ, రోబోటిక్స్‌పై ప్రాయోగిక జ్ఞానం పొందాలని సూచించారు. భవిష్యత్తులో టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులకు కంప్యూటర్ వినియోగం, ఏఐ యొక్క దైనందిన జీవితంలో ఉపయోగాలు, సరళమైన రోబోటిక్స్ నమూనాల తయారీ, ప్రాజెక్ట్ ప్రదర్శనలు వంటి అంశాల్లో ప్రాయోగిక శిక్షణ అందించనున్నారు. కార్యక్రమంలో ఏంఈఓ మల్లేశం, డీఆర్పీ ఎన్.రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రాంబాబు, స్వరూప్ చంద్, రమేష్, పీఆర్పీ శ్రీలతతోపాటు తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ మేనేజర్ శ్రీరామ్ రాహూల్ జువ్వాడి బృందం పాల్గొన్నారు.

విధులకు గైర్హాజరైన రికార్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్ .....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, మే04పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ కె. చిరంజీవిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు.శ్రీ కె. చిరంజీవి విధులకు గైర్హాజరు కావడంతో పాటు, ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడం, వివరణ కోరుతూ జారీ చేసిన మెమోలను స్వీకరించకపోవడం గమనార్హమని కలెక్టర్ తెలిపారు.
ఈ విషయంపై కమాన్‌పూర్ తహసీల్దార్ నివేదిక అందడంతో, సంబంధిత ఉద్యోగిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు.అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా, శాఖాపరమైన విచారణ చేపట్టనున్న నేపథ్యంలో, ఎ.పి. సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనల ప్రకారం శ్రీ కె. చిరంజీవిని సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.
సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుండి అమల్లో ఉంటాయని, విచారణ పూర్తయ్యే వరకు కొనసాగుతాయని తెలిపారు. సస్పెన్షన్ కాలంలో సంబంధిత ఉద్యోగి ముందస్తు అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్‌ను వీడరాదని ఉత్తర్వులో పేర్కొన్నారు.

మే 6న మెగా జాబ్ మేళా నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు చేయాలి.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

100 కంపెనీలు పాల్గొననున్న జాబ్ మేళా

వేదిక వద్ద అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి

వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, మే04 (వుదయం ప్రతినిధి) మే 6న నిర్వహించనున్న మెగా జాబ్ మేళా కోసం అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.సోమవారం డీసీపీ రామ్ రెడ్డి తో కలిసి జాబ్ మేళా వేదికగా ఏర్పాటు చేసిన వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌ను కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, మే 6న జరిగే మెగా జాబ్ మేళా కార్యక్రమంలో సుమారు 100 కంపెనీలు పాల్గొనున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో యువత హాజరు కానున్నందున తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.వేదిక వద్ద సరిపడా కుర్చీలు, తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అభ్యర్థుల నమోదు కోసం అవసరమైన రిజిస్ట్రేషన్ కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు, తగిన సంఖ్యలో కంప్యూటర్ వ్యవస్థలను వేగవంతమైన ఇంటర్నెట్, వైఫై , సిద్ధం చేయాలని ఆదేశించారు.అలాగే ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్స్ ,అందుబాటులో ఉంచాలని తెలిపారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఉపాధి కల్పన అధికారి రాజశేఖర్, డి వై ఎస్ ఓ సురేష్, ఆర్డీవో గంగయ్య, సంబంధిత శాఖల అధికారులు , తదితరులు,పాల్గొన్నారు.

కొడిమ్యాలలో జీవన్ రెడ్డి ధర్నా విడ్డూరం..

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల మే 04 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మోతె రోడ్డు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ జీవన్ రెడ్డి కొడిమ్యాలలో ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని చొప్పదండి నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు సజావుగా జరుగుతున్నాయని ప్రశ్నించే గొంతుక అని చెప్పుకునే జీవన్ రెడ్డి బిఆర్ఎస్ గొంతుకగా మారిపోయారని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో క్వింటాలకు 10కేజీల ధాన్యం కటింగ్ చేసి రైతులను గోసపెట్టిన బిఆర్ఎస్ పక్షాన జీవన్ రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు గత దశాబ్ద కాలంలో ఎన్నో వందల సార్లు బిఆర్ఎస్ అవినీతి పాలనపై విమర్శించిన మొదటి వ్యక్తి జీవన్ రెడ్డి అని బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులకు వ్యవసాయానికి 2 లక్షల 68 వేల కోట్లు ఖర్చు చేస్తే కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఒక లక్ష 52 వేల కోట్లు ఖర్చు చేసిందని 25 లక్షల మంది రైతులకు ఒకే దఫా రుణమాఫీ 21,000 వేల కోట్లు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులకు సైతం రుణమాఫీ అయ్యాయని కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి కేంద్ర ప్రభుత్వం లారీలకు జిపిఎస్ ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు వల్ల ధాన్యం సేకరణలో కొంత ఆలస్యం అయిందని రైతులను దోచుకునే సంస్కృతి కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకులకు లేదని జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి ని విమర్శిస్తే ప్రజలు నవ్వుకుంటున్నారు దశాబ్ద కాలం బిఆర్ఎస్ పార్టీని విమర్శించిన జీవన్ రెడ్డి వారి విమర్శలు త్వరగా మర్చిపోయారు అనుకుంటా అని కానీ ప్రజలు మర్చిపోలేదు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని బిఆర్ఎస్ హయాంలో క్వింటాలుకు 5 నుండి 10కేజీ ల ధాన్యం దోపిడి జరిగిందా లేదా అని కొండగట్టు మీద ఒట్టు వేసి చెప్పున్న రాజీనామా చేయడానికి నేను సిద్ధం అని బిఆర్ఎస్ పార్టీలో ప్రభుత్వంలో దోపిడి జరగలేదని కొండగట్టు మీద ఒట్టు వేసి బిఆర్ఎస్ నాయకులు చెప్పాలని ప్రతిపక్షాలు విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలి కానీ అదే పనిగా విమర్శించడం అధికారం కోసం పాకులాడడం మానుకోవాలన్నారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా మంత్రి లక్ష్మణ్ కుమార్ అనునిత్యం జిల్లా కలెక్టర్ తో ధాన్యం కొనుగోలుపై చర్చిస్తున్నారు జగిత్యాల నియోజకవర్గంలో సెర్ప్ పిఎసిఎస్ మెప్మా రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో క్వింటాలుపై 1,000 అధికంగా భరించి మక్కలు కొనుగోలు చేస్తుందని మార్క్‌ఫెడ్ అదేవిదంగా సివిల్ సప్లై కార్పొరేషన్ కేంద్ర ప్రభుత్వ ధోరణి వల్ల రెండు అత్యంత నష్టాల్లో కొనసాగుతున్నాయి కేంద్ర ప్రభుత్వం మక్కలు దొడ్డు వడ్ల ఎగుమతిలో చొరవ చూపి త్వరితగతిన ధాన్యం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని లారీలకు జిపిఎస్ సిస్టం పెట్టడం వల్ల లారీ అసోసియేషన్ రైస్ మిల్లర్లకు కొంత ఇబ్బందిగా మారిందని ప్రభుత్వం జిపిఎస్ సిస్టం నిబంధనలు సడలించడం వల్ల ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతాయన్నారు.1జీవన్ రెడ్డి గతంలో వ్యక్తిగతంగా విమర్శించిన పట్టించుకోలేదని ప్రభుత్వాన్ని పదేపదే విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు రైతులు నాణ్యమైన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లి మద్దతు ధర పొందాలని సూచించారు రేపు జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో అధికారులు రైస్ మిల్లర్లు లారీ అసోసియేషన్ వారితో సమావేశం ఉందని ధాన్యం కొనుగోలులో త్వరితగతిన జరిగేలా చూస్తామన్నారు ప్రశ్నించే గొంతుక రాష్ట్ర ప్రభుత్వాన్ని మాత్రమే విమర్శించడం కాదని ధాన్యం సేకరణలో కేంద్రం జాప్యం కూడా ఉందని కేంద్రాన్ని కూడా ప్రశ్నించాలని పరిష్కార మార్గాన్ని చూపాలని చొరవ తీసుకోవాలన్నారు రైతుల పేరు చెప్పుకొని పబ్బం గడపవద్దు అని అన్నారు నేడు దేశంలో అత్యధిక జీఎస్టీ పన్నుల చెల్లింపులో తెలంగాణ అగ్రభాగాన ఉందని తెలంగాణకు నిధుల కేటాయింపులో కేంద్రం మొండి వైఖరి వీడాలన్నారు కాంగ్రెస్ హయాంలో అత్యధిక సార్లు గెలిచింది అత్యధిక సార్లు ఓడింది అత్యధిక అవకాశాలు పొందింది జీవన్ రెడ్డిని. ధికార దాహం ఇంకా పోలేదని అనునిత్యం వార్తల్లో ఉండాలనే ఆకాంక్షతో నేడు ధర్నా చేపట్టారని ధర్నాలో ఉన్న స్థానిక మాజీ ఎమ్మెల్యేని జీవన్ రెడ్డి అనేక మార్లు విమర్శించారని కొత్త ఇల్లు కట్టుకున్నా దళితుడని చూడకుండా విమర్శించారనీ ఇప్పుడు ఇద్దరు ఒకే ఫోటోలో ధర్నాలో కనిపిస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ వాణి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి బండ శంకర్ దామోదర్ రావు గట్టు సతీష్ అడువాల లక్ష్మణ్ గిరి నాగభూషణం బాల ముకుందం రాములు సురేందర్ రావు మహేష్ కౌన్సిలర్లు సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయకేతనం

సంగారెడ్డి వుదయం.దేశ భద్రతకు అత్యంత కీలకమైన పశ్చిమ బెంగాల్ మరియు అస్సాం లతో పాటు పుదుచ్చేరి రాష్ట్రాల్లో జాతీయ వాద పార్టీ అయిన భారతీయ జనతా పార్టీ విజయం సాధించిన సందర్భంగా న్యాయవాదులు సంగారెడ్డి బార్ అసోసియేషన్ లో మిఠాయిలు పంచుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సిహెచ్ బసవరాజ్, పి. అనిల్ కుమార్ రెడ్డి 1, సమరసింహారెడ్డి, PD సందీప్, వీరేందర్ రెడ్డి న్యాయవాదులు మధుమోహన్ రెడ్డి ,అంబరీష్ రవీంద్ర రాజు వర్మ, ఆంజనేయులు, విధురుడు, నాగరాజు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ మే 4(వుదయం ప్రతినిధి)ప్రజావాణిలో అర్జిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ కార్యాలయం సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె . ఎల్.బి హరిప్రియ తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అర్జిదారుల సమస్యలను సావధానంగా విన్నారు. వారి సమస్యలను పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ వారికి భరోసా ఇచ్చారు.ప్రజా వాణి లో వచ్చిన దరఖాస్తులను అధికారులు నిశితంగా పరిశీలించి, సమస్యను అర్థం చేసుకొని పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులలో అర్జిదారుల దరఖాస్తులను పెండింగ్లో ఉంచరాదని,నిర్దేశించిన సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆమె ఆదేశించారు.ప్రజావాణిలో రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ రాజ్, జిల్లా సంక్షేమం, భూసర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 116 వినతులను అధికారులు నమోదు చేసుకున్నారు.కారుణ్య నియామకాలకు సంబంధించి ఖాళీ పోస్టుల వివరాలను మే 10 లోపు పంపించాలి: కలెక్టర్ప్రజావాణి అనంతరం కలెక్టర్ ఖుష్బూ గుప్తా జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కారుణ్య నియామకాల కు సంబంధించిన ఖాళీ పోస్టుల వివరాలను అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖల్లో ఉన్న ఆఫీస్ సబార్డినేట్,రికార్డ్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, ఖాళీ పోస్టుల వివరాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కేటగిరీల రోస్టర్ వారిగా నిర్ణీత ఫార్మాట్లో మే 10 లోగా కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారికి సమర్పించాలని తెలిపారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహచర ఉద్యోగులు ఏదైనా కారణాల వల్ల మరణించిన సందర్భంలో వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం కారుణ్య నియామకాల ద్వారా కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పిస్తున్నదని చెప్పారు. ఈ విషయాన్ని ప్రతి అధికారి మానవత్వంతో పరిగణించాలని, భవిష్యత్తులో ఎవరికైనా ఇలాంటి పరిస్థితులు రావచ్చని గుర్తుంచుకోవాలని సూచించారు.
ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, డి.ఆర్.ఓ రాంరెడ్డి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పునరావాసానికి పూర్తి సహకారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట మే04(వుదయం ప్రతినిధి)నారాయణపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలోసమాజంలోశాంతి, భద్రతలను బలోపేతం చేయడంలో భాగంగా జనజీవన స్రవంతిలోకి వచ్చిన మాజీ మావోయిస్టు లతో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సోమవారం ఎస్పీ కార్యాలయంలోమాట్లాడారు.2018 సంవత్సరం సెప్టెంబర్ నెలలో మక్తల్ మండలం, జక్లేర్ గ్రామానికి చెందిన అనిల్ కుమార్ అలియాస్ భగత్ సింగ్ వయస్సు 29 సం. భార్య గద్వాలకు చెందిన భవాని అలియాస్ సుగుణ వయస్సు 27 సం. లు మావోయిస్టు దళంలో చేరి చత్తీస్ గడ్ అడవుల్లో ఉండి, అక్కడే వివాహం చేసుకుని జీవనం సాగించా రు. అనంతరం ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో, మార్చి 03, 2026 న హైదరాబాద్‌లోని డిజిపి కార్యాల యంలో మాజీ డి జీ పి శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో లొంగిపోయి, జనజీవన స్రవంతిలోకి చేరారు.ఈ నేపథ్యంలో వారు నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారికి ఒక నెలకు సరిపడా అవసరమైన నిత్యావసర సరుకులను క్వింటాల్ (బియ్యం, వంట పాత్రలు,కుక్కర్) అందజేశారు. అలాగే వారు భవిష్య త్తులో చేయాలనుకుంటున్న ఉపాధి, జీవన మార్గం గురించి ఆలోచించుకుని, ఒక నెల తర్వాత మళ్లీ కలవాలని సూచించారు. వారి పునరా వాసానికి పోలీస్ శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూమావోయిస్టు దళాన్ని విడిచి జనజీవన స్రవంతిలోకి రావడం మంచి నిర్ణయమని, ఇకపై సమా జంతో కలిసిమెలిసి జీవిస్తూ ప్రజలకు సేవ చేయాలని సూచించారు. సమాజంలో ఉన్న సమస్యలైన బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి అనర్థాలను అరికట్టడంలో తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.బీద ప్రజలకు సహాయం చేయడం, కుటుంబ సభ్యులతో సఖ్యతగా జీవిం చడం ద్వారా సమాజంలో ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ హుల్ హక్, ఎస్బి ఎస్ఐ నరేష్ తది తరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ మల్కాపూర్‌కు శ్రీకారం...

గ్రామాన్ని పరిశుభ్రంగా మార్చే దిశగా అడుగులు



కొండాపూర్ వుదయం కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామాన్ని రోగ రహితంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో గ్రామ పాలకవర్గం "స్వచ్ఛ మల్కాపూర్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆదివారం గ్రామంలోని ప్రధాన రహదారులపై పేరుకుపోయిన చెత్తను గ్రామ ప్రజాప్రతినిధులు స్వయంగా తొలగించి శుభ్రపరిచారు. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలకు సందేశం ఇచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ అనిల్ మాట్లాడుతూ, ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవీణ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డ్ కు చేయూత అందించిన సిద్దురావణ్

జహీరాబాద్ మే 4 (వుదయం ప్రతినిధి) జహీరాబాద్ ప్రాంతంలో కొంతకాలం పోలీస్ డిపార్ట్మెంట్ హోంగార్డుగా పని చేసిన మొగులయ్య గత కొన్ని నెలల క్రితం పక్షవాతం రావడంతో అనారోగ్యం బారిన పడ్డాడు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటునాడని విషయాన్నీ తెలుసుకున్న తెలంగాణ భీమ్ ఆర్మీ చీఫ్ సిద్ధు రావణ్ తన మెరుగైన చికిత్స కోసం తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నాడు. ఈ కార్యక్రమాలలో నర్సింలు, బలరాం కాంబ్లే , నరసింహ, అశోక్ పోలీస్, సందీప్, నాని, శ్రీకాంత్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

పలు సమస్యల పై వినతులు

స్వీకరించిన ఆర్డీఓ జీవాకర్ రెడ్డి

కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి)

తేది 4 5 2026 సోమవారం కోరుట్ల డివిజన్ స్థాయిలో నూతనంగా ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది సోమవారం కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం కోరుట్ల లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను డివిజన్ స్థాయి అధికారులు తహశీల్దార్ లతో కలిసి స్వీకరించారు మొత్తం 9 ఫిర్యాదులు వచ్చాయి ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి యల్ జివాకర్ రెడ్డి మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్ లోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వచ్చరని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యలపైసమగ్రవిచారణచేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా తేదీ 4 5 2026 నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 9 ఫిర్యాదులు (రెవెన్యూ7, మున్సిపల్ 1 పంచాయతి రాజ్ 1) వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఇట్టి ప్రజావాణి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1 గంట 30 నిమిషాల వరకు జరుగును ఇట్టి కార్యక్రమం నందు డివిజన్ స్థాయి అధికారులు అయిన డి ఎల్ పి ఓ డివై డిఎంహెచ్ఓ ఏడిఏ డిఈ (విద్యుత్) సి డి పి ఓ తహసిల్దార్ డిఈ (ఆర్ అండ్ బి) డిఈఈ (ఆర్డబ్ల్యూఎస్) డిఈ (హౌసింగ్) ఏ ఎస్ సి డి ఓ ఏబిసిడిఓ ఏటిడిఓ పాల్గొనడం జరుగుతుందని తెలియజేయడమైనది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డియం అండ్ హెచ్ఓ జైపాల్ రెడ్డి.పంచాయతిరాజ్ సబ్ డివిజన్ డిఈఈ యం సత్యనారాయణ వివిధ శాఖల జిల్లా అధికారులు తహసీల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

దుబాయిలో గుండె

పోటు తో కోరుట్ల వాసి మృతి

కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి)

కోరుట్ల పట్టణ బీసీ కాలనీ (అల్లమయ్య గుట్ట) ప్రాంతంలో నివాసం ఉంటున్న పోతారం గ్రామానికి చెందిన వాసాల రవి తేది 27 4 2026 సోమవారం దుబాయిలో గుండెపోటుతో మృతి చెందాడు మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు దుబాయి లోని సి ఆర్ సి కంపెనీ లో బిల్డింగ్ కన్స్ట్రక్షన్ లేబర్ గా పని చేస్తున్న మృతుడు వాసాల రవి ఆదివారం రాత్రి పడుకొని సోమవారం ఉదయం నిద్ర లేవకపోవడంతో డ్యూటీకి వెళ్లేందుకు సిద్ధమైన సహచరులు గమనించి క్యాంప్ సెక్యూరిటీ వారికి సమాచారం అందించగా వారు ఆసుపత్రికి తరలించగా గుండెపోటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు అయితే దుబాయి లో మృతి చెందిన వాసాల రవి మృతదేహాన్ని భారతదేశానికి తీసుకువచ్చేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నాలు చేస్తున్నారు కంపెనీ అధికారులు ఇంకా రెండు మూడు రోజులు పట్టొచ్చని చెప్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

ఎస్ కే ఎన్ ఆర్ లో జరుగుతున్న

నీట్ పరీక్ష కేంద్రం పరిశీలన

జగిత్యాల మే 03 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల పట్టణంలోగల ఎస్కేఎన్ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ యుజీ పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత పరిశీలించారు నీట్ పరీక్ష నిర్వహణకు సంబంధించి కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలోని గదుల అమరిక సీసీ కెమెరాల ఏర్పాటు తాగునీటి సౌకర్యం విద్యుత్ సరఫరా పారిశుధ్యం భద్రతా చర్యలు తదితర అంశాలను పరిశీలించారు అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని అధికారులకు సూచించారు పరీక్ష నిర్వహణలో పారదర్శకత క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొంటూ ఎటువంటి లోపాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు అభ్యర్థులు సమయానికి కేంద్రానికి చేరుకునేలా వారికి కావలిసిన సదుపాయాలు కల్పించాలని తెలిపారు పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు అదేవిధంగా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము డీఎంహెచ్ఓ సుజాత ఎస్ కే ఎన్ ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ అరిగెల అశోక్ జగిత్యాల అర్బన్ తహసీల్దార్ రామ్ మోహన్ విద్యాశాఖ సిబ్బంది కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

జగిత్యాల పోక్సో కోర్టు సంచలన తీర్పు

మైనర్ బాలికపై అత్యాచార యత్నం చేసిన కామాంధుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

నిందితుడికి రూ. 15 వేల జరిమానా

ప్రభుత్వం తరపున బాధితురాలికి రూ. 3 లక్షల పరిహారం

ధర్మపురి,మే 4(వుదయం ప్రతినిధి):

మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి ఒడిగట్టిన ఓ కామాం ధుడికి జగిత్యాల కోర్టు కఠిన శిక్ష విధించింది.60 ఏళ్ల వ యసులో మృగంలా ప్రవర్తించిన నింది తుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధిస్తూ జగిత్యాల జిల్లా సెషన్స్ జడ్జి రత్న పద్మావతి సోమవారం కీలక తీర్పు వెలువరిం చారు.ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఓ మైనర్ బాలికపై అదే ప్రాం తానికి చెందిన సయ్యద్ అప్సర్ (60) అనే వ్యక్తి 2023లో అత్యాచార య త్నానికి పాల్పడ్డాడు.ఈ ఘటనపై బాధితు రాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశా రు.అప్పటి డీఎస్పీ వెంకట స్వామి పకడ్బందీగా దర్యాప్తు జరిపి,కోర్టులో అభియోగ పత్రా లను దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిట్ల.నర్సయ్య సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా, విచారణ చేపట్టిన న్యాయమూర్తి నేరం నిరూపితం కావడంతో నింది తుడు అప్సర్‌కు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష,రూ.15 వేలు జరి మానా విధిం చారు.బాధిత బాలికకు ప్రభుత్వం తరపున రూ. 3 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది.తీర్పు అనం తరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో నేరా లకు పాల్పడే వారు చట్టం నుండి తప్పించు కోలేరని స్పష్టం చేశారు. పోలీసులు, ప్రాసిక్యూషన్ విభాగం సమన్వయంతో వేగంగా దర్యాప్తు పూర్తి చేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియా డారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పీపీ బిట్ల నర్సయ్య, ఐఓ వెంకటస్వామి, అప్పటి ఎస్సై దత్తాద్రి,సీఎంఎస్ ఎస్సై శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుళ్లు వి.శ్రీధర్,డి. శ్రీధర్, కిరణ్ కుమార్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినం దించి రివార్డులు ప్రకటించారు.

ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ జన్మదిన వేడుకలు..

మెట్ పల్లి మే 02 (వుదయం విలేఖరి)

టీయూడబ్ల్యూజే (ఐజేయు) ప్రింట్ మీడియా మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ పుట్టినరోజు వేడుకలను పట్టణంలో శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈకార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్‌పల్లి అధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ అఫ్రోజ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా బాసెట్టి హరీష్ గౌరవ సలహాదారులు దాసం కిషన్ క్యాషియర్ మక్సూద్ జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి పింజర్ శివ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్ కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్ కుర్ర రాజేందర్ యానం రాకేష్ రఫీ ఉల్లా సోహెల్ హైమద్ ముత్యాల రమేష్ ఓంకారి శ్రీనివాస్ బొల్లం రాజు మాజీ అధ్యక్షులు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా రమణ ఏసమేని గణేష్ ఎండి అభిద్ శశి కుమార్ అమ్ముల ప్రవీణ్ మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా పట్టణ 20వ వార్డు కౌన్సిలర్ మాసుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

తాండూరు గ్రామంలో అభివృద్ధి

కొత్త దశకు శ్రీకారం – ఎమ్మెల్యే

నాగిరెడ్డిపేట్,వుదయం

మండలంలోని తాండూరు గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న రహదారి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. 4వ, 5వ వార్డుల్లో రోడ్లపై మురికి నీరు నిల్వ ఉండడంతో, ముఖ్యంగా వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు.ఈ సమస్యను గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, గ్రామ ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రూ.10 లక్షల నిధులను మంజూరు చేసి సీసీ రోడ్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదగౌడ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల దీర్ఘకాల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు కూడా అభివృద్ధి పనులు చేపట్టినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అభిషేక్, గ్రామస్తులు ప్రభాకర్, మధు, వేముల సంగయ్య, లింగం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రధాత మంత్రి శ్రీధర్ బాబు

- సోషల్ మీడియా ఇన్చార్జి ఆరేళ్ళి కిరణ్ గౌడ్

మంథని, మే 4: తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అని కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి ఆరేళ్ళి కిరణ్ గౌడ్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంథని మండలం సూరయ్య పల్లి గ్రామానికి సిఆర్ఆర్ నిధుల కింద రూ 10 లక్షలు మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించినందుకు గ్రామస్తులు తరుపున ఆరేళ్ళి కిరణ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు కట్టుబడి ఉన్నారని వివరించారు. రానున్న రోజుల్లోగ్రామాన్నిమంత్రి శ్రీధర్ బాబు మరింత అభివృద్ధి చేస్తారని ప్రజలంతా హర్ష వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మహిళా సంఘ సమైక్య భవనానికి భూమి పూజ

- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల మే 04 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేట గ్రామంలో 10 లక్షలతో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి గ్రామానికి చెందిన పోతు మానస సాగర్ ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కృషి చేస్తుందన్నారు మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తూ వివిధ రంగాల్లో మహిళా భాగస్వామ్యం కల్పిస్తూ ప్రోత్సహిస్తూ మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందన్నారు జగిత్యాల జిల్లాలో ఐదు కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనాన్ని నిర్మిస్తున్నామన్నారు ముఖ్యమంత్రి యువతకు ఉపాధి అవకాశాలు కల్పన కోసం అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ ను 6 కోట్లతో జగిత్యాల లో నిర్మించడం జరిగిందని యువత ఉపాధి కోసం వృత్తి విద్యా రంగాల్లో అవకాశాలు ఉంటాయని సద్వినియోగం చేసుకోవాలన్నారు.జగిత్యాల మహిళ డిగ్రీ కళాశాల అటానమస్ అయిందని మహిళలకు నూతన వృత్తివిద్యాకోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు ధాన్యం తరలింపులో కేంద్రం లారీలకు జిపిఎస్ పెట్టడం వల్ల రైస్ మిల్లలకు వచ్చేది కొంత ఆలస్యం అయిందని జిపిఎస్ నిబంధన సడలించ గా వేగంగా ధాన్యం తరలింపు జరుగుతుందన్నారు ధాన్యం తరలింపు కొంత ఆలస్యం అయినా రైతులు ప్రకృతి వైపరీత్యాలు దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి సర్పంచ్ దావ తిరుపతి ఉప సర్పంచ్ స్వతంత్ర మహేష్ మాజీ ఎంపీపీ ములసపు లక్ష్మీ మహేష్ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ లు దామోదర్ రావు నక్కల రాధ రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ రౌతు గంగాధర్ నాయకులు బాల ముకుందం ఎంపీడీవో విజయ లక్ష్మి ఎమ్మార్వో రామ్మోహన్ ఎంపీఓ వాసవి ఏఈ విజయ్ ఏపీఎం రాజు సర్పంచ్ గుంటి రవి వార్డు సభ్యులు రౌతు గంగాధర్ నాయకులు లైశెట్టి శేఖర్ శరత్ రావు బోగ సత్తయ్య రమేష్ చందు సద్దాం హుస్సేన్ వినయ్ మాజీ మోతే ఎంపిటిసి రోక్కం రాజశేఖర్ రెడ్డి వార్డు సభ్యులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత

కోరుట్ల మే 02 (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణ అయిలాపూర్ రోడ్డులో గల సీఎంఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ స్థాయి సమావేశం ఆర్డిఓ ప్రజా పాలన ప్రత్యేక అధికారి జివాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత విచ్చేశారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కార్యక్రమాల్లో ప్రతి శాఖ సమన్వయంతో పని చేసి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని పేర్కొన్నారు గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపట్టి పనుల పురోగతిని నిరంతరం సమీక్షించాలన్నారు ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించి సమయంలో ప్రజల నుండి వినతులు వస్తే అర్హులైన వారిని గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించడంతో పాటు అర్హత ప్రమాణాలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు రెవెన్యూ కు సంబంధిత సమస్యలను ప్రత్యేక దృష్టితో పరిష్కరించేందుకు మండల స్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు అలాగే ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు సూచనలను నమోదు చేసి వాటి పరిష్కారానికి గడువులు నిర్ణయించి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు అధికారులను నేరుగా సంప్రదించాలని ఆమె సూచించారు ఆర్డీవో జివాకర్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కోరుట్ల తహసిల్దార్ కృష్ణ చైతన్య మండల విద్యాధికారి గంగుల నరేషం ఎంపీడీవో రామకృష్ణ జిల్లా స్థాయి అధికారులు తహసీల్దార్ లు ఎంపిడివోలు మండల స్థాయి అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ లు కౌన్సిలర్ లు సర్పంచ్ లు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమం

- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల మే 04 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారం కార్యక్రమంలో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా రైతులకు భూసార పరీక్ష విశ్లేషణ పత్రాలు జాతీయ ప్రకృతి వ్యవసాయ కిట్లు అందజేసి రైతులతో కలిసి భూసార రక్షణ ప్రతిజ్ఞ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారం కార్యక్రమంలో భాగంగా ఇట్టి కార్యక్రమాన్నీ నిర్వహించడం జరిగిందని వ్యవసాయ అధికారులు శాస్త్ర వేత్తల సలహాలు సూచనలు రైతులు ఉపయోగించుకోవాలన్నారు నేడు రాష్ట్రంలో మార్క్ పేడ్ 10,000 కోట్ల నష్టాల్లో ఉందన్నారు కేంద్ర ప్రభుత్వం మక్కలకు 2,400 మద్దతు ధర కల్పిస్తుందని కానీ చేతల్లో చూపడం లేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలకు 800 వందల వరకు నష్టాన్ని భరిస్తూ మక్కలు కొనుగోలు చేస్తుందన్నారు బయట మార్కెట్ లో మక్కలు 1500 రూపాయలుగా ధర ఉందన్నారు మార్క్ ఫెడ్ 10,000 కోట్ల నష్టాల్లో ఉంటే దాదాపుగా సివిల్ సప్లై కార్పొరేషన్ కూడా నష్టాల్లోనే ఉందన్నారు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమానికి రైతుల నుండి పూర్తి స్థాయిలో స్పందన లేదని ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని రైతులు ఉపయోగించుకొని పాల్గొన్నట్లయితే శాస్త్రవేత్తలు రాష్ట్ర ప్రభుత్వం సైతం ఉత్సాహంగా రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలని ఇష్టారీతిన అధిక ఎరువులు వాడకం వల్ల భూసారం దెబ్బతిని పంట దిగుబడి తగ్గుతుందన్నారు పంట సాగు పరీక్షలు చేపించి సరైన ఎరువులు విత్తనాలు వాడాలన్నారు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తల నుండి పంట సాగు బడి అంశాలు నేర్చుకోవాలని రైతులు పంట సాగు పై పెట్టుబడి తగ్గించి లాభాలు ఆర్జించాలని ఆకాంక్షించారు రైతులు అందరూ ఒకే పంట కాకుండా డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని పంట మార్పిడి వైపు దృష్టి సారించాలన్నారు లక్ష్మీపూర్ గ్రామంలో సీడ్ ప్రాసెస్ యూనిట్ పూర్తి చేయటానికి కృషి చేస్తానన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు కేంద్ర ప్రభుత్వం ఎఫ్సీఐ ధాన్యం సేకరణ జాప్యం వల్ల నేడు రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బంది ఉందని రైతులు గమనించాలన్నారు ఈ కార్యక్రమంలో డీఈవో భాస్కర్ ఏడిఏ తిరుపతి నాయక్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి సర్పంచ్ కవిత ప్రొఫెసర్ సుజాత సైంటిస్ట్ లు రవి రాజేష్ స్వాతి ఏఈఓ హరీష్ మాజీ సర్పంచులు చెరుకు జాన్ తిరుపతి రెడ్డి గర్వాస్తుల గంగన్న మాజీ ఆత్మ ఛైర్మెన్ ఏలేటి రాజీ రెడ్డి పురిపాటి రాజీ రెడ్డి బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి బాపూరెడ్డి మల్లేష్ ధనేశ్వర్ రావు గిద్దె రాజు శంకర్ తిరుపతి రాజేష్ రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబ సభ్యులను

పరామర్శించిన గోపాల్ రెడ్డి

కోరుట్ల మే 04 (వుదయం ప్రతినిధి)

కథలాపూర్ మండల దుంపేట గ్రామ సర్పంచ్ మల్యాల రమేష్ తండ్రి మల్యాల రాములు గౌడ్ మరణించిన విషయం తెలిసి మల్యాల రమేష్ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తుర్తి బిజెపి నాయకులు ప్రవీణ్ నానమ్మ మరణించడంతో ప్రవీణ్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ పరామర్శలో భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ నాయకులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి మండల అధ్యక్షులు మాల్యాల మారుతి మండల ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, కలెక్టర్ స్నేహ శబరిష్

మహబూబాబాద్, మే 04 (వుదయం ప్రతినిధి) :

జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం వెంటనే మిల్లులకు తరలించాలని ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ (స్నేహ శబరిష్) అధికారులను ఆదేశించారు. సోమవారం వారు కురవి, డోర్నకల్ మండలాల్లో విస్తృతంగా పర్యటించి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, గన్ని సంచులు, ప్యాడీ క్లీనర్లు సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని విప్ హామీ ఇచ్చారు. కురవి మండల కేంద్రంలో వరంగల్ జిల్లా సహకార బ్యాంక్ నూతన బ్రాంచ్‌ను వారు ప్రారంభించారు. రైతులకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించాలని కోరారు. డోర్నకల్ మండలం చిలుక్కోడలో జరిగిన 'రైతు వారోత్సవాల్లో' కలెక్టర్ పాల్గొన్నారు. మే 9 వరకు జరిగే ఈ ఉత్సవాల్లో సేంద్రియ ఎరువులు, ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. హనుమకొండలో మెగా రైతు మేళా - రైతులు తరలిరావాలి హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మే 5, 6, 7 తేదీలలో నిర్వహించే 'మెగా రైతు మేళా'ను జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ మేళా కోసం జిల్లా నుండి ప్రతిరోజూ ఉదయం 6 నుండి 7 గంటల మధ్య 13 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు డ్రోన్ టెక్నాలజీ, నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించి, సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి సరిత, శాస్త్రవేత్తలు ప్రశాంత్, సుధాకర్ రెడ్డి, తహసీల్దార్ విజయ, ఎంపీడీవో వీరబాబు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

3కోట్ల రోడ్డు పని 30నెలలైనా పూర్తి చేయని మంత్రి

కనీస అవసరాలు తీర్చాలనే ఆలోచన చేయని మంథని ఎమ్మెల్యే

మెజార్టీ ఇచ్చే కాటారం ప్రజలు రోడ్డును చూసైనా ఆలోచించాలే

మనం ఓట్లేస్తే తమ్ముడికి నాలుగు కంపెనీలు పెట్టించిన ఎమ్మెల్యే

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

జయశంకర్ భూపాలపల్లి (కాటారం) మే 04 (వుదయం జిల్లా ప్రతినిధి)

ఆనాడు ఎమ్మెల్యేగా మంథని కాటారం రోడ్డుకు డీఎంఎఫ్టీ ద్వారా రూ.300కోట్ల నిధులు తీసుకువచ్చి 90శాతంరోడ్డ నిర్మాణం చేస్తే ఈనాడు కేవలం మూడు కోట్లతో మొదలుపెట్టిన రోడ్డు పనులు 30నెలలైనా పూర్తి చేయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ విమర్శించారు. మంథని నియోజకవర్గంలోని కాటారం మండలం దేవరాంపల్లి సమీపంలో నిర్మాణంలో ఉన్న మంథని కాటారం రహదారిని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చి 30నెలలు గడుస్తున్నా నియోజక వర్గ పరిస్థితి మారలేదనడానికి నిలువెత్తు సాక్ష్యం మంథని కాటారం రోడ్డు అని ఆయన అన్నారు. కాటారం మండల ప్రజలు ఎంత గొప్పగా ఆలోచిస్తున్నరో వాళ్ల ఓటును ఎలా వినియోగించుకుంటున్నరో ఈ రోడ్డును చూసి అయినా అర్థం చేసుకుంటరని బావిస్తున్నానని ఆయన అన్నారు. మన ఓట్లతో 40ఏండ్లుగా ఏలుతున్న మూడు ఓట్లు ఉన్న కుటుంబం 30నెలలు గడిచినా ఈ రోడ్డు పనులు పూర్తి చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, నిత్యం ఇదే రహదారిలో దుద్దిళ్ల శ్రీధర్ ఆయన తమ్ముడు వచ్చి పోతుంటారని, కానీ రోడ్డు గురించి పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఓట్లు వస్తే నోట్ల సంచులతో వస్తమనే అహంకారం వారిలో ఉందని, ఎన్నికలు వచ్చినప్పుడుల్లా మెజార్టీ ఇచ్చే కాటారం ప్రజలు రోడ్డును కూడా నోచుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మూడు ఓట్లు ఉన్న కుటుంబం గెలువడానికి మెజార్టీ ఇచ్చే కాటారం మండలంలో ఒక్క కార్యక్రమమైనా గొప్పగా జరుగలేదని, నలుగురికి ఇండ్లు కట్టించలేదని, నాలుగు మంచి పనులు చేయలేదని ఆయన వివరించారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ఐదు ఏండ్లు కలవకపోయినా మందలియ్యకపోయినా పట్టించుకోరనే ధీమా వారిలో ఉంటుందని అన్నారు. ఆనాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనకు ఓటు అనే ఆయుధం ఇచ్చాడని, అయితే ఓటు గొప్పతనం తెలియన ఓటు వేసి మరీ బానిసలుగా మారతున్నామని ఆయన వాపోయారు. మూడు ఓట్లు ఉన్న కుటుంబానికి అధికారం ఇస్తే తమ్ముడికి నాలుగు ఆఫీసులు పెట్టి దోచుకుంటున్నారే తప్ప ఈ ప్రాంత ప్రజల అవసరాలను పట్టించుకోవడం లేదని, ఈ రోడ్డు పూర్తి చేయనందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పవిత్రమైన ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకోవడం లేదని సమాజానికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. నేను నా తమ్ముడు హాయిగా హైదరాబాద్‌లో ఉంటం ఇక్కడ మాకు ఏం పని లేదు, ఓట్లు వస్తనే నోట్ల సంచులతో వస్తమనే అహంకారం ఆ కుటుంబానిదని, కాటారం ప్రజలు ఇప్పటికైనా ఆలోచన చేసి అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో షోకాల్డ్ నాయకులు సైతం ఈ రోడ్డు చూసైనా ఎమ్మెల్యే పనితీరును అర్థం చేసుకోవాలని, ఐదు సార్లు గెలిచిన అసమర్థుడు అని ఆయన ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఎప్పటికప్పుడు అప్రమత్తం కావాలని ఎమ్మెల్యే నీతిని సమాజానికి చాటి చెప్పాల్సిన బాధ్యత ఉందని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాటారం, మహాదేవపూర్, పలిమేల, మహాముత్తారం, మలహార్ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తగా బీఎఫ్ఎస్ఐ, డెయిరీ కోర్సులు

– అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ కింద ప్రవేశం

– ఉద్యోగ అవకాశాలే లక్ష్యంగా శిక్షణ

– పింగిలి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొ. బి. చంద్రమౌళి

హనుమకొండ, మే 04 (వుదయం ప్రతినిధి):

హన్మకొండలోని పింగళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల (అటానమస్)లో 202627 విద్యా సంవత్సరం నుండి రెండు నూతన కోర్సులను ప్రారంభించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ (AEDP) కింద బీకాంలో బి.ఎఫ్.ఎస్.ఐ (బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్), బీఎస్సీలో డెయిరీ అండ్ పౌల్ట్రీ మేనేజ్మెంట్ కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు ఆయన వివరించారు. ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా, కార్పొరేట్ సంస్థలకు కావాల్సిన కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక పరిజ్ఞానం మరియు వృత్తిపరమైన నైపుణ్యాలను విద్యార్థులలో పెంపొందించడమే ఈ కోర్సుల ప్రధాన ఉద్దేశమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కోర్సు పూర్తి కాగానే నేరుగా ఉద్యోగాల్లో చేరే విధంగా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. ఈ క్రమంలోనే కొన్ని పాత కోర్సులను కూడా రీడిజైన్ చేసినట్లు వెల్లడించారు. కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ కోర్సులను పింగళి కళాశాలలో ప్రారంభించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు దోస్త్ వెబ్ ఆప్షన్లలో ఈ కొత్త కోర్సులకు, పింగళి కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రవేశాలు పొందాలని కోరారు. కళాశాలలో విశాలమైన లాబొరేటరీలతో పాటు హాస్టల్ వసతి, ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి, కఠినమైన క్రమశిక్షణ, సీసీ కెమెరాల పర్యవేక్షణలో 24 గంటల భద్రత కల్పిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు.

డీసీసీ కార్యవర్గ సభ్యునిగా మామిండ్ల సురేష్ నియామకం

హనుమకొండ, మే 04 (వుదయం ప్రతినిధి) :

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీలో నూతన నియామకాలు జరిగాయి. పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వుల ప్రకారం, జిల్లా అధ్యక్షుడు ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డితో సంప్రదించి ఉపాధ్యక్షులు, జనరల్ సెక్రటరీలు, కార్యవర్గ సభ్యుల జాబితాను ఖరారు చేశారు. పార్టీ విధేయతకు గుర్తింపు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం, 31వ డివిజన్(న్యూ శాయంపేట)కు చెందిన మామిండ్ల సురేష్ పార్టీ పట్ల చూపిస్తున్న అంకితభావానికి తగిన గుర్తింపు లభించింది. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని గుర్తించిన అధిష్టానం, ఆయనను హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యునిగా నియమించింది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పీసీసీ వెల్లడించింది. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు మామిండ్ల సురేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

నాకు ఈ అవకాశం కల్పించిన బి. మహేష్ కుమార్ గౌడ్ (టీపీసీసీ అధ్యక్షులు)నాయిని రాజేందర్ రెడ్డి (వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే)ఎంగల వెంకట్ రామ్ రెడ్డి (డీసీసీ అధ్యక్షులు) కడియం కావ్య (వరంగల్ ఎంపీ)కాంగ్రెస్ నాయకులు భట్టి శ్రీనివాస్, ఈవి శ్రీనివాస్, 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీ ఆశయాల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింత ఉత్సాహంతో పని చేస్తానని ఆయన పేర్కొన్నారు.

ఆలయ గోపుర కలశాన్ని బహుకరించిన దూలం వెంకటేష్ గౌడ్ దంపతులు

నడికూడ, మే 04 (వుదయం ప్రతినిధి) :

ధర్మారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి మరియు శ్రీ కంఠ మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి భక్తుల నుండి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. ఆలయ నిర్మాణంలో భాగంగా పలువురు దాతలు తమ వంతు సహాయాన్ని అందిస్తూ భక్తి చాటుకుంటున్నారు.

పూర్వీకుల జ్ఞాపకార్థం గోపుర కలశం బహుకరణ చేశారు. గ్రామ మాజీ సర్పంచ్, ఓడీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం ప్రోత్సాహంతో ప్రముఖ దాతలు అమల దూలం వెంకటేష్ గౌడ్ దంపతులు తమ ఉదారతను చాటుకున్నారు. తమ తాతానానమ్మలైన స్వర్గీయ దూలం వీరక్క దూలం పాపయ్య గౌడ్ జ్ఞాపకార్థం, వారి మనుమడు వెంకటేష్ గౌడ్ ఆలయ గోపురానికి అవసరమైన బంగారు కలశాన్ని బహుకరించారు. దాతలకు కృతజ్ఞతలు ఆలయ శోభను పెంచే విధంగా గోపుర కలశాన్ని అందజేసిన దూలం వెంకటేష్ గౌడ్ దంపతులను గోల్కొండ సదానందం, పల్లె వెంకన్న గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, గౌడ సంఘం నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పదవితో బాధ్యతలు మరింత పెరిగాయి

ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు

బుర్ర దేవేందర్ గౌడ్

పరకాల మే 4, (వుదయం ప్రతినిది):

జిల్లా కాంగ్రెస్ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా నియమించడం పై డీసీసీ ప్రధాన కార్యదర్శి బుర్ర దేవేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకటరామిరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికప్పుడు కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తుందని పేర్కొన్నారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను గౌరవంగా స్వీకరిస్తూ పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ వేదికగా నిరంతరం పోరాడతానని తెలిపారు. పార్టీ ఆశయాలు, సంక్షేమ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా పని చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ తనకు అండగా నిలిచారని, వారి సహకారంతోనే ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో అందరినీ కలుపుకొని పార్టీ విజయానికి కృషి చేస్తానని బుర్ర దేవేందర్ గౌడ్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ ప్రియాంకను మర్యాదపూర్వకంగా కలిసిన గోల్కొండ సదానందం

హనుమకొండ, మే 04 (వుదయం ప్రతినిధి) :

హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలాను రాహుల్ దళిత అవుట్ సోర్సింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గోల్కొండ సదానందం సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది.

ఈ సందర్భంగా గోల్కొండ సదానందం జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా కలెక్టర్ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వారు కొనియాడారు. కీలక అంశాలపై చర్చసుమారు కొంతసేపు జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ప్రధానంగా ప్రస్తుతం ఉన్న సామాజిక పరిస్థితులు, ప్రజల సమస్యలపై చర్చించారు. అవుట్ సోర్సింగ్ రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులు, కార్మికుల సంక్షేమం, ఈ రంగంలోని తాజా పరిణామాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి, దళిత, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి సంస్థ తరపున అందిస్తున్న సహకారం గురించి వివరించారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో గోల్కొండ సదానందంతో పాటు సంస్థకు చెందిన ప్రతినిధులు, ముఖ్య సభ్యులు పాల్గొన్నారు

నిర్మాణ రంగానికి పూర్వవైభవం రావాలి: రవీంద్ర త్యాగి

కాజీపేట, మే 04 (వుదయం ప్రతినిధి) :

దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం తర్వాత అత్యధిక ఉపాధి కల్పిస్తున్న నిర్మాణ రంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు రవీంద్ర త్యాగి పిలుపునిచ్చారు. వరంగల్ సెంటర్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మడికొండలోని శ్రీసత్యసాయి కన్వెన్షన్ హాల్ లో ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బాయ్ జాతీయ అధ్యక్షులు రవింద్ర త్యాగి, బాయ్ జాతీయ ఉపాధ్యక్షులు వేముల సత్యమూర్తీలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా త్యాగి మాట్లాడుతూ నిర్మాణ రంగంలో ముడిసరుకులైన సిమెంట్, స్టీల్ ధరలు ఇష్టానుసారంగా పెరుగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం ఒక రెగ్యులేటరీ అథారిటీని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ధరల పెరుగుదల వల్ల బిల్డర్లు మరియు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని త్యాగి ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణ రంగంపై ఉన్న జీఎస్టీ భారాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని, దీనిపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని ఆయన తెలిపారు. నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమానికి బిల్డర్లు ప్రాధాన్యత ఇవ్వాలని, వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అందేలా చూడాలని సూచించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, వరంగల్ సెంట్రల్రాష్ట్రంలోనేకీలకమైన కేంద్రంగా ఎదగాలని త్యాగి ఆకాంక్షించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా కొత్త నిర్మాణ పద్ధతులను అవలంబించాలని, యువ ఇంజనీర్లకు మరియు కార్మికులకు శిక్షణ ఇచ్చి నైపుణ్యాన్ని పెంచాలని త్యాగి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ గుండు సుధారాణి, పశ్చిమ ఎంఎల్ఏ నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎంఎల్ఏ కేఆర్ నాగరాజు, ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ జంగారాఘవరెడ్డి, మాజీ ఎంఎల్ఏలు ఆరూరి రమేష్, వన్నాల శ్రీరాములు, మాజీ జడ్పీ ఛైర్మన్ సాంబారి సమ్మారావు, బీఏఐ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, వరంగల్ చాప్టర్ ఛైర్మన్ మనోజ్, బీఏఐ సీనియర్ నాయకులు సీనయ్య, బీఎన్ రెడ్డి, రవిందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు వేముల సదానందం నేత, మెండు రవిందర్, వేముల నాగరాజు, గడ్డం కేశవమూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం బీఏఐ జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వేముల సత్యమూర్తిఉమాదేవి దంపతులను ఘనంగా సన్మానించారు. అలాగే నూతనంగా ఎన్నికైన జాతీయ అధ్యక్షులు రవింద్ర త్యాగి ని సన్మానించారు. బీఏఐ వరంగల్ సెంటర్ కార్యవర్గం చేత జాతీయ ఉపాధ్యక్షులు వేముల సత్యమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు.

మే 6న జరిగే రైతు సంగ్రామ సదస్సును విజయవంతం చేయాలి

నర్సంపేట గౌరవ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల పిలుపు మేరకు

చెన్నారావుపేట మే. 4 (వుదయం న్యూస్ ప్రతినిధి)

చెన్నారావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం నందు రైతు సంగ్రామ సదస్సు పోస్టర్ ఆవిష్కరించిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న మాట్లాడుతూహనుమకొండ హంటర్ రోడ్డులో మే 6న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నా రైతు సంగ్రామ సదస్సుకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు

చలో వరంగల్తేదీ:06052026 నాడు ఉదయం 7 30 గంటలకు గ్రామ గ్రామల నుండి రైతులు, కార్యకర్తలు, మండల నాయకులు ,పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు ,రైతు సంగ్రామ సదస్సు నిర్వహించే కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా మనవి ఈ కార్యక్రమంలో. మండల ఎన్నికల కన్వీనర్ జక్కు అశోక్ యాదవ్ గారు. సొసైటీ చైర్మన్ మురహరి రవి. మండల ప్రధాన కార్యదర్శి మాదారపు శ్రీనివాస్. మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్. సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్. మేడబోయిన కుమార్. మాజి కో ఆప్షన్ మెంబర్ రఫీ. మాజీ ఎంపిటిసి మొగిలి కేశవరెడ్డి. మండల కార్యవర్గ సభ్యులు కోశాధికారి గుర్రం రవి. మండల నాయకులు ములుక సాంబయ్య కవి, చిలువేరు చిరంజీవి. మూడు రమేష్ .మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్ ,రాజేందర్. చిలువేరు నాగేష్. అనుముల అశోక్. బాణాపురం రాజు. ఇందూరి నర్సిరెడ్డి. అల్లంనేని వాసు. గ్రామ పార్టీ అధ్యక్షులు మొర్రి కట్టయ్య. బాబురావు. మంద చిన్ను. మండల నాయకులు .యూత్ నాయకులు, పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల పడిగాపులు

వరి,మక్కల కొనుగోలు చేయడంలో విఫలమవుతున్న ప్రభుత్వం.గాదె ప్రభాకర్ రెడ్డి విమర్శ.

పరకాల మే 4 (వుదయం ప్రతినిధి):

రైతులు పండించిన మొక్కజొన్న కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. ఈరోజు పరకాల పట్టణంలో ని వ్యవసాయ మార్కెట్లో వరి, మొక్కజొన్న, రైతులతో కలిసి వారి సమస్యలను కలుసుకున్నారు. పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీపిఎం జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.... హనుమకొండ జిల్లాలో వరి, మొక్కజొన్న కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రకటనలకే పరిమితమైందని, క్షేత్రస్థాయిలో ఎక్కడ కూడా మొక్కజొన్న, వరిని కొనడం లేదని, 20 రోజుల నుండి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారని, ఒక పక్కన అకాల వర్షాలు, తీవ్రమైన ఎండలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికార యంత్రాంగం, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు వ్యవసాయ మార్కెట్లో ఇప్పటికి. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు సారంపల్లి వాసుదేవ రెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల చక్రపాణి రాగుల రమేష్ పరకాల పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ బొచ్చు ఈశ్వర్ మడికొండ ప్రశాంత్ రవి సాంబయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ కమిటీ ఎన్నిక.

ధర్మసాగర్ మే 04

(ధర్మసాగర్ వుదయం ప్రతినిధి)

హనుమకొండ జిల్లా,ధర్మసాగర్ మండలంలోని నారాయణగిరి గ్రామానికి చెందిన హనుమకొండ జిల్లా కార్యదర్శిగా బత్తిని ఎల్లా గౌడ్, కాంగ్రెస్ కమిటీ సెక్రెటరీగా ఎన్నుకున్నందుకు పిసిసి అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ కి మరియు హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ ఈనుగుల వెంకట్ రామ్ రెడ్డి కి మరియు స్టేషన్ ఘన్ పూర్ ఇన్చార్జి శ్రీ సింగపురం ఇంద్ర కి కృతజ్ఞతలు

తెలియజేస్తున్నాను.

క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ

భూపాలపల్లి మే 04 (వుదయం విలేకరి)

క్రీడాకారులకు కాంగ్రెస్ నాయకుడు ముక్తేశ్వర్ జెర్సీలను పంపిణీ చేశారు సోమవారం భూపాలపల్లి జిల్లాకేంద్రంలో కొనసాగే క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొంటున్న గోల్డెన్ ఈగల్స్ జట్టుకు మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ముక్తేశ్వర్ మౌనిక లు జెర్సీలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తండ్రి లేళ్ల సమ్మయ్య ఇటీవల కాలంలో అనారోగ్య సమస్యతో మరణించడం జరిగింది వారి జ్ఞాపకార్థంగా క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు

యువత తప్పుడు మార్గాలలో వెళ్లకుండా క్రీడల్లో రాణించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబసభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సన్మానం

మహాదేవపూర్ మే 04 (వుదయం ప్రతినిధి)

మహాదేవపూర్ మండలం పెద్దంపేట్ గ్రామ సర్పంచ్ బీసుల లావణ్య రాజేష్ పదో తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సన్మానించారు సోమవారం పెద్దంపేట్ గ్రామపంచాయతీ ఆవరణలో లో ఇటీవల పదవ తరగతి ఫలితాల లో అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన పదవ తరగతి విద్యార్థులకు వారి తల్లి తండ్రులను సర్పంచ్ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సృజన్,ఉపసర్పంచ్ గడ్డం రాజు గౌడ్ ,వార్డ్ సభ్యులు చిడం సంజీవ్, తడండ్ల మాళవిక , గౌరవేని మల్లీశ్వరి, దుర్గం సమ్మక్క , కుర్సం లక్ష్మణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

టేకుమట్లలో గంజాయి పట్టివేత -ముగ్గురి వ్యక్తుల అరెస్ట్

వుదయం,టేకుమట్ల:

గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు యువకులను పోలీసులు సోమవారం ఉదయం అరెస్ట్ చేశారు. గోప్య సమాచారం మేరకు చర్యలు చేపట్టిన పోలీసులు రైతు వేదిక సమీపంలో వారిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారు సంతోష్(23), వంశీ కృష్ణ(21), గణేష్(18)గా గుర్తించారు. వీరు మహారాష్ట్రలోని ఛండాపూర్ రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి వద్ద నుంచి సుమారు 1.2 కిలోల ఎండు గంజాయి కొనుగోలు చేసి టేకుమట్లకు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. పోలీసులు తనిఖీలు నిర్వహించగా వారి వద్ద గంజాయి లభ్యమైంది. వెంటనే స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం ముగ్గురిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచగా రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై అమూల్య తెలిపారు. వీరితో పోలీస్ సిబ్బంది వెంకటేష్, మొగిలి, రామకృష్ణ ఉన్నారు.

విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సన్మానం

మహాదేవపూర్ మే 04 (వుదయం ప్రతినిధి)

మహాదేవపూర్ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో స్కూల్ టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాదేవపూర్ బాలికల పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించినందుకు అభినందనలు తెలియజేశారు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయడం వల్లనే మంచి ఫలితాలు సాధించడం జరిగిందని అన్నారు. మంచి మార్కులు పొందిన విద్యార్థులు భవిష్యత్తులో కూడా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు నగదు బహుమతిని అందజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం కనీసం ముగ్గురు నలుగురు విద్యార్థులకు ఐఐటి బాసరలో అడ్మిషన్ లభించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హసీనా బానో, ఉపాధ్యాయులు సరిత, మడక మధు, హోలీ పాషా వీరేశం, లీలారాణి, ప్రసూన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చిట్యాల మే 04 (వుదయం ప్రతినిధి)

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు చిట్యాల మండలం తిరుమలపురం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మొక్కజొన్న పంట చేను కాలిపోవడం జరిగింది.ఈ విషయాన్ని తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సోమవారం సంఘటన స్థలానికి చేరుకుని పంటచేను పరిశీలించి బాధిత రైతులను ఓదార్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పెట్టుబడి పెట్టి కష్టపడి పండించిన పంట కోత దశకు చేరుకున్న సమయంలో ఇలాంటి ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరం అన్నారు.ముఖ్యంగా ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వలన ఇలాంటి అగ్ని ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఎమ్మార్వో,ఎంపీడీవో,వ్యవసాయ శాఖ అధికారులు,ఎలక్ట్రిసిటీ అధికారులు, చిట్యాల మార్కెట్ కమిటీ

హిందూ ధర్మ సమ్మేళనం సమితిని విజయవంతం చేయండి.

డివిజన్ అధ్యక్షులు సింగరికొండ మాధవశంకర్.

నాలుగో డివిజన్ కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి.

నర్సంపేట వుదయం ప్రతినిధి మే 4.

నర్సంపేట పట్టణంలో ని రెడ్డి ఫంక్షన్ హాల్ లో నేడు జరిగే హిందూ ధర్మ సమ్మేళనం ను విజయవంతం చేయాలని హిందూ ధర్మ సమ్మేళనం సమితి నర్సంపేట డివిజన్ అధ్యక్షులు సింగరికొండ మాధవశంకర్ గుప్త పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి, డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ అధ్యక్షులు బుస్స రాజు, బుస్స విజయ్, ముంజాల రమేష్, మంచినీళ్ల కృష్ణమూర్తి, మంచినీళ్ల సంతోష్, నాగమల్ల కృష్ణమూర్తి, చకీలం శ్రీకాంత్ జక్కా రవీందర్ పాల్గొన్నారు